

తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
ఖమ్మం, మహబూబ్ నగర్
శనివారం 7-9-2024 పేజీలు : 8

# లోన్‌యాప్ వేధింపులకు విద్యార్థి ఆత్మహత్య

**మేడ్చల్,సెప్టెంబర్6:** లోన్‌యాప్ వేధింపులకు యువకుడు బలైన ఘటన మేడ్చల్ జిల్లాలో చోటు చేసుకుంది. పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ యువకుడు చెరువులో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుత్బుల్లాపూర్, సంజయ్ గాంధీ నగర్‌కు చెందిన ఎంకే విద్యార్థి భాను ప్రకాష్ (22) కనిపించడం లేదంటూ గురువారం జీడిమెట్ల పోలీస్ స్టేషన్‌లో మిస్సింగ్ కేసు నమోదు అయ్యింది. ఆరోరా కళాశాలలో మాస్టర్స్ చదువుతున్న భాను ప్రకాష్ లోన్‌యాప్ ద్వారా లోన్ తీసుకున్నాడు. అయితే తిరిగి లోన్ చెల్లించకపోవడంతో లోన్ యాప్ నిర్వాహకులు వేధింపులకు గురిచేశారు. తీసుకున్న లోన్ కట్టాల్సిందే అంటూ లోన్‌యాప్ పట్టుబట్టారు. దీంతో లోప్‌ఆప్ప్ వేధింపులు తాళలేక భాను, నిన్న సాయంత్రం ఫాక్స్ సాగర్ చెరువులో దూకి బలన్మరణానికి పాల్పడ్డాడు.



# అలంపూర్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి

**- ఏఐసీసీ కార్యదర్శి సంపత్‌కుమార్ - మార్కెట్ కమిటీ చైర్మన్ దొడ్డప్పకు సన్మానం**

ఎర్రవల్లి/ అయిజ/ రాజోలి, సెప్టెంబర్ 6 : నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని, రాష్ట్రంలోని ఏ నియోజకవర్గానికీ రానన్ని పదవులను అలంపూర్‌కు తీసుకొస్తానని ఏఐసీసీ కార్యదర్శి సంపత్‌కుమార్ అన్నారు. ఎర్రవల్లి, అయిజ, రాజోలి మండలాల్లో శుక్రవారం ఆయన పర్యటించారు. ఎర్రవల్లిలోని ఎస్ఎస్ అడిటోరియంలో ఏర్పాటు చేసిన సమావేశం లో అలంపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దొడ్డప్పతో పాటు, డైరెక్టర్లను ఘనంగా సన్మానించారు. అనంతరం అయన మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడి పని చేస్తున్న వారికి ప్రాధాన్యం ఉంటుంద న్నారు. భారీ వర్షాలకు నియోజకవర్గంలో రోడ్లు, కాలువలు కోతలకు గురయ్యాయన్నారు. ఈ పరిస్థితులపై కలెక్టర్‌తో సమీక్షించానని చెప్పారు. ప్రాజెక్టులకు సంబంధించి ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్‌తో మాట్లాడినట్లు తెలి పారు. మల్లమ్మకుంట రిజర్వాయర్ పనులను త్వ రలో పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఇందిరమ్మ కమిటీల్లో కార్యకర్తలే కీలకంగా ఉంటారన్నారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అలంపూర్ నియోజకవర్గ అధ్యక్షుడు జోగుల రవి, పార్టీ మండల అధ్యక్షుడు వెంకటేష్‌యాదవ్, కార్యదర్శి సిరాజ్, నాయకులు నీలిశ్రీనివాస్, సోమనాద్రి, సీతారామిరెడ్డి, రాజ్‌కుమార్, మార్కెట్ వైస్ చైర్మన్ కుమార్, డైరెక్టర్లు రుక్మానందరెడ్డి, చెన్నకృష్ణారెడ్డి, మస్తాన్, సులో చన పాల్గొన్నారు.



# అస్తవ్యస్తం.. అధ్వానం

**- పేరుకపోయి నిండిపోయిన డ్రైనేజీ**
**- పల్లెల్లో లోపిస్తున్న పారిశుధ్య నిర్వహణ**
**- పేరుకుపోతున్న వ్యర్థాలు**
**- నిండిపోతున్న డ్రెయినేజీలు - పట్టించుకోని యంత్రాంగం**

**కృష్ణకాలనీ (భూపాలపల్లి), అక్టోబరు 5:** పల్లెల్లో పారిశుధ్యం లోపిస్తోంది. గ్రామ పంచాయతీలకు పాలకవర్గాలు లేకపోవడం, ప్రత్యేకాధికారులు పట్టించుకోకపోవడంతో చెత్తాచెదారం, మురుగునీరు పేరుకుపో తోంది. దీంతో దోమలు, ఈగలు విజృంభిస్తున్నాయి. అసలై వర్షాకాలం.. ఆపై పారిశుధ్య లోపం కారణంగా ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. గ్రామాల్లో చాలా మంది సీజనల్ వ్యా?ధులతో సతమతమవుతున్నారు. ఏ ఇంట్లో చూసినా ఒకరిద్దరు జ్వరాలతో బాధపడుతున్నారు. ఒకవైపు వాతావరణంలో చోటు చేసుకున్న మార్పులు, మరోవైపు పారిశుధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా మారడంతో రోగాలు విస్తరిస్తున్నాయి. గ్రామాల్లో కనీసం బ్లీచింగ్ పౌడర్ కూడా చల్లించకపోవడంతో ఈ పరిస్థితి ఏర్పడుతోంది.

# సాహితీ సంచార యోధుడు-నేడు అద్దేపల్లి జయంతి

## కవి,సాహితీవిమర్శకుడు,మార్క్సిస్ట్



**అక్షర విజేత ముదిగొండ:-**ప్రపంచీకరణకు వ్యతిరేకంగా గళమెత్తిన తెలుగు కవులలో రామ్మోహన్ రావు ఒకరు.ఆయన మంచి విమర్శకుడిగా పేరు పొందారు.అద్దేపల్లి రామ ొహనరావు కవితా సంపుటి 'పొగచూరిన ఆకాశం' కవితా సంపుటి "చిన్నప్ప" అవార్డుకు ఎంపిక అయింది.ఈ పోటీకిన్యాయని ర్ణేతగా ఆయనేవ్యవహ రించడం ఒక విశేషం. "పొగచూరిన ఆకాశం" లో అద్దేపల్లి ప్రపంచీకరణ నేపథ్యంలో సామ్రాజ్యవాద ఆధిపత్య పోకడలను, దేశంపై రాజకీయ ఆర్థిక దుష్ప్రభావాలను సాంస్కృతిక కాలుష్యాన్ని ప్రతిభావంతంగా అక్షరీకరించినందుకు తన పుస్తకాన్ని తానే ఎంపిక చేసుకున్నానని చెప్పారు. మారుతున్న కాలాన్ని ప్రతిబింబించే పదబంధాలు, విప్లవాత్మక చిత్రణ ఇందులో చూడగలుగుతాము. ప్రధానంగా ఈ కవితా సంపుటితో పాటు అద్దేపల్లి నిరంతర సాహితీ కృషిని కూడా గౌరవించాలి.విమర్శకుడిగా పేరుగాంచిన డాక్టర్ అద్దేపల్లి రామ్మోహన్ రావ్ 1936 సెప్టెంబర్ 6న మచిలీపట్నంలో సుందర్ రావ్, రాజరాజేశ్వరి దంపతులకు జన్మించారు. సముద్రం నానేల, కాలం మీద సంతకం, పొగ చూరిన ఆకాశం, గోదావరి నా ప్రతిబింబం లాంటిక వితాసంపుటాలు ,గీటురాయి, విలోకనం ,కాలంమీద సంతకం, తెరలు, ప్రపం చీకరణ నేపథ్యంలో మహిళ,ఆకుపచ్చని సజీవ సముద్రం ,నా నేల,తెలుగు కవిత్వంలో ఆధునికతఅల్లూరి సీతారామరాజు (వచన కవితా కథా కావ్యం) వంటి 25 పుస్తకాలు రాశారు.దాదాపు 600 పుస్తకాలపై తన అభిప్రాయాలను విమర్శల రూపంలో తెలియ జేసారు.ఆయన ఎన్నో పురస్కారాలు అందుకున్నారు ఆయన 2016 జనవరి13వ తేదీన అస్తమించారు. ఆయన మరణం సాహిత్యలోకానికీ, విమర్శనా పరిశీలనలకు తీరని లోటని చెప్పవచ్చు.ఆయనను ప్రజాకవి, సాహితీసం చారయోధుడు అని కూడా పిలుస్తారు.

# వరదబాధితఫోటోమరియువీడియో గ్రాఫర్ కుటుంబాలకు 10 లక్షల ఆర్థిక సహాయం

## ఖమ్మం ఫోటోగ్రఫీ యూనియన్ నాయకులు



**అక్షర విజేత ఖమ్మం :-**సెప్టెంబర్ 1 ఖమ్మం నగరం చరిత్రలో కనివిని ఎరుగని రీతిలో మున్నేరు వరద ఖమ్మం చుట్టు పక్కల కాలనీలను ముంచెత్తడం వల్ల చాలా కుటుంబాలు వారు నిరాశ్రయులు అయ్యారు. వారిలో ఖమ్మం ఫోటో గ్రాఫర్ కుటుంబాలు చాలా ఉన్నాయి.ఖమ్మం ఫోటోగ్రఫీ యూనియన్ నాయకులు వారిని పరామర్శించి వారిలో 26 మందిని తీవ్ర నష్టానికి గురి అయిన బాధితులుగా గుర్తించి వారికి తక్షణ సహాయం చేసారు.జిల్లా యూనియన్ ఫండ్, రాష్ట్ర యూనియన్ ఫండ్, ఖమ్మం ఫోటో గ్రాఫర్స్ విరాళాలు,రాష్ట్ర వ్యాప్తంగా వివిధ మండలాల, జిల్లా నుండి ఫోటోగ్రాఫర్స్ విరాళాలు,**LED** ఓనర్స్ అసోసియేషన్స్ విరాళాలు,ఇతర దాతల నుండి సేకరించిన మొత్తం విరాళాలు సుమారు పది లక్షలు ఇవ్వడం జరిగింది. ఇందులో తక్షణ సహాయం గా 26 మందికి ప్రతీ ఒక కుటుంబానికి 35,000/- రూపాయల నగదు,3000/- విలువ గల సరుకులు ఇవ్వడం జరిగింది. జిల్లా అధ్యక్షులు నాగరాజు దేవర అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం స్థానిక జూబ్లీక్లబ్ లో జరిగింది. ఈ కార్యక్రమం లో ,రాష్ట్ర కార్యదర్శులు మారగని వెంకట్ , కన్నె గుండ్ల అశోక్ జిల్లా కోశాధికారి ఆర్ కె బాబాయ్ , ఖమ్మం పట్టణ అధ్యక్షులు కమఠం రఘు , సెక్రెటరీ ఖాజబాబా , కోశాధికారి నీరుడు తిరుపతి రావు ,జిల్లా వైస్ ప్రెసిడెంట్ సుధాకర్ ,.వైస్ ప్రెసిడెంట్ రంజిత్ , రూరల్ మండలం అధ్యక్షులు మల్లెల వీరన్న , , ఖమ్మం టౌన్ కమిటీ సభ్యులు పవన్, అఖిల్, మీరా, ఖమ్మం టౌన్ మాజీ అధ్యక్షులు బండారు శేషగిరి ,LED ఓనర్స్ గణేష్ , సైదులు , రూరల్ గౌస్ .రవి .సంగయ్య తల్లాడ అధ్యక్షులు చెర్రీ ప్రసాద్ .రఘునాథ పాలెం బాలాజీ నాయక్. యసీన్ సీనియర్ ఫోటోగ్రాఫర్స్ గురువా రెడ్డి , ఒమేగా శ్రీకాంత్, గౌస్ , సినిమాటిక్ తిరు, కొండ నరేష్,ఇతర ఫోటోగ్రాఫర్ మిత్రులు పాల్గొన్నారు. సహాయం పొందిన 26 కుటుంబాలు ఆపద కాలంలో వారిని ఆదుకున్నందుకు గాను ఫోటోగ్రాఫి యూనియన్ కూ, ప్రతీ ఫోటో గ్రాఫర్ కు, ఇతర దాతలకు ధన్యవాదాలు తెలియజేశారు.

# అధికారుల నిర్లక్ష్యం రాకపోకలు నిలిచిపోయాయి

## ఇబ్బందుల్లో విద్యార్థులు ప్రయాణికులు - ప్రత్యామ్నాయ ఏర్పాట్లలో జిల్లా అధికారుల నిర్లక్ష్యం



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి:** వనపర్తిలోని కొత్తకోట - ఆత్మకూరు ప్రధాన రహదారిపై రాకపోకలు గత ఐదు రోజులుగా నిలిచిపోయాయి. విద్యార్థులు ప్రయాణికులు ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న పట్టించుకోని పాలకులు అధికారులు ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు వరదలు రావడంతో మదనాపురం రైల్వే గేట్ సమీపంలోని సరళాసాగర్ వాగు పొంగి ప్రవహిస్తోంది. దీంతో కాజ్వేపై నీళ్లు పెద్ద ఎత్తున ప్రవహిస్తున్నాయి. గత శనివారం రాత్రి నుండి నీళ్ల ప్రవహిస్తుండటంతో ఐదు రోజులుగా వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి.ప్రస్తుతం వరద తగ్గటంతో ఆర్ అండ్ బి అధికారులు రోడ్డు పునరుద్ధరణకై చర్యలు చేపట్టారు. కానీ పనులు ముందుకు సాగడం లేదు.కలెక్టర్ చొరవ చూపి తేలికపాటి వాహనాలు నడిచే విదంగానైనా యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని ప్రయాణీకులు కోరూతున్నారు. ఐదు రోజులుగా ఈ దారి గుండా ప్రయాణించే వారు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. విద్యార్థులు ఊర్ల నుంచి బయటికి రావటం లేదు. వనపర్తి జిల్లా కలెక్టర్ దీనిపై వెంటనే స్పందించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

## -వల్లా పురం గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ



**అక్షర విజేత ముదిగొండ :-** మధిర ఎమ్మెల్యే , తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సిఫారసు మేరకు మంజూరైన సిఎంఆర్ఎఫ్ చెక్కును శుక్రవారం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ నాయకులు పంపిణీ చేశారు. ముదిగొండ మండలం వల్లాపురం గ్రామానికి చెందిన జొన్నలగడ్డ సైదులుఅనారోగ్య సమస్యలతో రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా 60 వేల రూపాయలు మంజూరైనవి. అట్టి(రూ60వేల)మంజూరైన చెక్కును వల్లాపురం గ్రామ శాఖ ఆధ్వర్యంలో బాధితుడికి అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గాలి చిన్న నరసింహారావు, తాజా మాజీ ఎంపీటీసీ సభ్యులు తాటికొండ విజయ, మల్లికార్జున స్వామి వారి దేవాలయ చైర్మన్ గాలి గోపి, కాంగ్రెస్ పార్టీ నాయకులు జొన్నలగడ్డ గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకుడికి నివాళులు

## అర్పించిన జిల్లా నాయకులు



**అక్షర విజేత ముదిగొండ :-**మండల పరిధిలోని వనం వారి కృష్ణాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కోయ శ్రీనివాస్ రావు (45) అనారోగ్యంతో ఈరోజు తెల్లవరుజామున మృతి చెందారు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు శ్రీనివాస్ రావు పార్థివ దేహానికి కాంగ్రెస్ పార్టీ జెండా కప్పి నివాళులు అర్పించారు వారి మృతి పట్ల తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు..

# ప్రకాష్ నగర్ మున్నేరు బ్రిడ్జిపై

# ఆరు నెలల పాటు రాకపోకల బంద్



**అక్షర విజేత ఖమ్మం:-**గత వారం రోజులుగా కురిసిన అకాల వర్షాలు కారణంగా ఎవరు ఊహించిన రీతిలో వచ్చిన వరదల వల్ల ప్రకాష్ నగర్ మున్నేరు బ్రిడ్జి వరదల తాకిడికి పిల్లర్ల సైతం ముందుకు జరిగాయి. ఇప్పటికే వారం రోజు నుంచి బ్రిడ్జిపై భారీ వాహనాల రాకపోకలను బంద్ చేశారు. అందులోని భాగంగానే నేటి నుండి బ్రిడ్జి మరమ్మత్తులు చేపట్టడంతో అటు నుండి పూర్తిగా ఆరు నెలల పాటు వాహనాల రాకపోకలు బందు చేయుటకు బ్రిడ్జి మీద గోడ కొడుతున్నారు.కావున ముదిగొండ మండల ప్రజలుతో పాటు పరిసర ప్రాంత ఖమ్మం ప్రజలు గమనించగలరని అధికారులు తెలియజేస్తున్నారు.

## గంగరాజు కుటుంబాన్ని పరామర్శించిన విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు



**అక్షర్ విజేత బోనకల్ :** మండల పరిధిలోని చిన్నబీరవల్లి గ్రామానికి చెందిన స్వాతంత్ర సమరయోధుడు, ప్రముఖ కళాకారుడు కందుకూరి గంగరాజు చారి (90) అనారోగ్యంతో మృతి చెందారు. వారికి ఇద్దరు కుమార్తెలు ఒక కుమారుడు ఉన్నారు. శుక్రవారం తెలంగాణ విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘ నాయకులు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారి కుటుంబానికి విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పరామర్శించిన వారిలో విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘ జిల్లా గౌరవ అధ్యక్షులు రావుట్ల సత్యనారాయణ చారి,మండల అధ్యక్షుడు రావుట్ల వెంకటాచారి, జిల్లా కార్యదర్శి పంతంగి శ్రీనివాసరావు చారి, మండల కార్యదర్శి విసిజ్ఞ చారి, మండల నాయకులు తాటికొండ రామాచారి తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



**అక్షర విజేత ఎర్రుపాలెం:** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఇంటిలోకి వాని నీరు చేరడంతో తాటాకు ఇంటి గోడ కూలి దిక్కు తోచని స్థితిలో ఉన్న ఆ కుటుంబానికి మేకల రమేష్ ఆసరాగా నిలిచారు. ఎర్రుపాలెం మండలం సత్యనారాయణపురం గ్రామానికి చెందిన కోరుకుంట్ల వెంకటేశ్వరరావు కుటుంబం భారీ వర్షానికి ఇల్లంతా అస్తవ్యస్తమై ఎటుపోలేని దీనస్థితిలో ఉన్న కుటుంబానికి 25 కేజీల బియ్యం, నిత్యవసర సరుకులు వైకల్యంతో ఉన్న నిరుపేద కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు మేకల రమేష్ శుక్రవారం అందజేసి తమ దాతృత్వాన్నిచాటుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బండ్ల ఆత్మప్రసాద్, సత్యనారాయణపురం గ్రామ పెద్దలు పాల్గొన్నారు

## వినాయక చవితి సందర్భంగా మట్టి విగ్రహాలు పంపిణీ

**పర్యావరణ ను కాపాడాల్సిన మనందరి బాధ్యత**



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి:** వనపర్తి జిల్లా కేంద్రంలో శనివారం వినాయక చవితి సందర్భంగా శుక్రవారం పర్యావరణం ను కాపాడడం మనందరి బాధ్యతగా దృష్టిలో పెట్టుకొని మట్టి వినాయక ప్రతిమలను కమాన్ చౌరస్తా లో వాసవి క్లబ్ వనిత క్లబ్ తరఫున 300 మట్టి విగ్రహాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పర్యావరణం కాపాడాలని కోరారు కార్యక్రమంలో అధ్యక్షుడు నవీన్ వాసవి క్లబ్ ప్రెసిడెంట్ కొండూరు నవీన్ కుమార్, దాచ శివ ,రామకృష్ణ. భాస్కర్, సాయినాథ్,వనిత క్లబ్ ప్రెసిడెంట్ కొండూరు దివ్యశ్రీ ,సువర్ణ, ప్రణీత ,మంజుల, రాధిక తదితరులు పాల్గొన్నారు

# రైస్ మిల్ యజమానులపై కేసులు నమోదు చేయాలి

**రైస్ మిల్లులు అబ్రార్ , సత్య. తిరుమల. శ్రీ వేంకటేశ్వర ఇండస్ట్రీ లపై. కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలి**

**కాలాయాపన చేస్తున్న సివిల్ సప్లై అధికారులపై చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ను ఆదేశించిన జిల్లా కలెక్టర్**

**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి :** వనపర్తి జిల్లా ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు బియ్యం ఇవ్వని మిలర్లపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.శుక్రవారం మధ్యాహ్నం కలెక్టరేట్ ఛాంబర్ లో సివిల్ సప్లయి అధికారులతో సి.యం.ఆర్ రైస్ పై సమీక్ష నిర్వహించారు.బియ్యం ఇస్తున్న రైస్ మిల్లులను ప్రశంసించారు. వడ్లు తీసుకొని బియ్యం ఇవ్వకపోవడం అనేది సరికాదని దీనివల్ల ప్రజాధనం వృధా అవుతుందన్నారు. బియ్యం ఇవ్వకుండా మొండిగా ఉన్న రైస్ మిల్లులు అబ్రార్ ఇండస్ట్రీ, సత్య ఇండస్ట్రీ తిరుమల ఇండస్ట్రీ, శ్రీ వేంకటేశ్వర ఇండస్ట్రీ లపై కేసులు నమోదు చేయాలని సూచించారు. ఎన్నిసార్లు చెప్పినా వినకుండా వడ్లు తీసుకొని బియ్యం ఇవ్వని రైస్ మిల్ యజమానులపై వెంటనే కేసులు బుక్ చేయాలని సివిల్ సప్లయి అధికారులను ఆదేశించారు. రైస్ మిల్లుల పై చర్యలు తీసుకోకుండ కాలాయాపన చేస్తున్న సివిల్ సప్లై అధికారులపై చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ను ఆదేశించారు. వరి ధాన్యం తీసుకొని రైస్ మిల్లులో ధాన్యం లేని రైస్ మిల్లులపై సమీక్ష. నిర్వహించారు. ఇప్పుడు బియ్యం ఇవ్వని రైస్ మిల్లులు ఇక నుండి ధాన్యం ఇవ్వవద్దని సివిల్ సప్లై అధికారినీ ఆదేశించారు. ఇప్పటికే ఫారం 2 ద్వారా నోటీస్ ఇచ్చిన మిల్లులకు ఫారం 3,4 ద్వారా నోటీస్ జారీ చేయాలని సూచించారు.అదనపు కలెక్టర్ రెవెన్యూ యం నగేష్, జిల్లా సివిల్ సప్లై అధికారి కాశీ విశ్వనాథ్, డి.యం. ఇర్ఫాన్, డి టీలు పాల్గొన్నారు.

# పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుపై చిత్తశుద్ధి లేని రేవంత్ రెడ్డి

**-పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పెండింగ్ పనులు వెంటనే చేపట్టాలి -ముఖ్యమంత్రి సొంత జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్ట్ పనులు**

**-9 నెలలుగా నిలిచిపోయిన ప్రాజెక్టు పనులు - నిరంజన్ రెడ్డి మాజీ వ్యవసాయ శాఖ మంత్రి**



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి:** వనపర్తి: పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పెండింగ్ పనులు వెంటనే చేపట్టాలని. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలను పథకాన్ని పడ్డావు పెడతారా. అని ప్రశ్నించారు ముఖ్యమంత్రి సొంత జిల్లా అయినా పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు తొమిది నెలలుగా పెండింగ్లో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుపై చిత్తశుద్ధి లేక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 9 నెలలుగా ప్రాజెక్టు పనులు పెండింగ్లో పెట్టారని అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది నెలలవుతున్న వలసల జిల్లాను టిఆర్ఎస్ ప్రభుత్వం వజ్రపు పునుకగా ఏర్పాటు చేసిందని వ్యవసాయానికి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి ఎన్నో ప్రాజెక్టులకు జలకలతో రైతు ఇంట్లో ఆనందం నింపిందని అన్నారు రేవంత్ రెడ్డి సీఎంగా అన్న 9 నెలల్లో ఒక్కసారి కూడా అటువైపు కన్నెత్తి చూడలేదని సాగునీటి శాఖ మంత్రి ఒక్కసారి కూడా సమీక్ష నిర్వహించలేరని ఈ ఏడాది జూరాల ప్రాజెక్టుకు భారీ వద్ద 3.88 లక్షల ఇన్ఫో వచ్చిందని గుర్తు చేశారు 50 రోజుల్లో ఏడు మూడు రెండు జేఎంసిల వర్ధంతి ఇక్కడ వడిసి పట్టింది 22 జిఎంసీలు మాత్రమేనని అన్నారు శ్రీశైలం సాగర్ తర్వాత మిగతావన్నీ సముద్ర పాలు అవుతున్నాయని కాంగ్రెస్ ప్రభుత్వం కల్వకుశ పోతున్న కింద నిర్మించాల్సిన రిజర్వాయర్లను ఉద్దేశపూర్వకంగా పక్కన పెట్టారని అన్నారు 3.50 లక్షల ఆయకట్టకు కేవలం 3. 90 టీఎంసీల ఏలూరు జొన్నల బొగుడ గుడిపల్లి రిజర్వాయర్లకు మాత్రమే నిర్మించారు అని అన్నారు రిజర్వాయర్లు నిర్మించి ఉంటే భారీ వరదలు వచ్చినా ఇలాంటి సమయంలో నీళ్లు నింపుకునే అవకాశం ఉండేదని అన్నారు కేసీఆర్ పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల కింద నార్లపూర్ కు 8.51 . ఏదుల వట్టెం 16.74 కరివేన 15.34 ఉధండపూర్ 16.0 3 %నెస్త్ర% సామర్థ్యం గల రిజర్వాలను రికార్డ్ సమయంలో ఓటు కేసులు ఏపీ కుట్రలు కాంగ్రెస్ కుట్రలను ఛేదించి నిర్మించారు ఎన్నికల ముందు నార్లపూర్ లో ఒక పంపు కూడా ప్రారంభించారు గత తొమ్మిది నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకొని మిగిలిపోయిన పాలకూర పనులు పూర్తి చేసి ఉంటే ఈ ఏడాది వట్టెం రిజర్వాయర్ వరకు అయినా ఎద్దుల రిజర్వాయర్ వాళ్ళ కైనా నీటిని నిలువ చేసుకునే అవకాశం ఉంది కానీ అన్నారు అధికారం దక్కిన వెంటనే పాత చందాలు రద్దుచేసి పాలమూరు రంగారెడ్డిని ఉద్దేశపూర్వకంగా పక్కన పెట్టారని ప్రభుత్వం పర్యవేక్షణ లేక వట్టెం పంప్ హౌస్ వరదలకు నీట మునిగిందని. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం మూలంగా నీళ్లు ఉన్న రిజర్వాయర్లను నింపుకునే పరిస్థితి లేదని అన్నారు తక్షణమే ప్రభుత్వం పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పెల్లి పనులను వెంటనే చేపట్టి పూర్తి చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు

# వినాయక మండపాలకు ఉచిత విద్యుత్ ఎం అనురాధ

**అక్షర విజేత ఎర్రుపాలెం:**వినాయక చవితి పండుగను పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గణేష్ మండపాలకు ఉచిత విద్యుత్తును అనుమతించిది. మదిర,ఎర్రుపాలెం మండలాలలో వినాయక మండపాలు ఏర్పాటు చేసుకునే వారు ముందస్తుగా విద్యుత్ శాఖ వారు నిర్దేశించిన నమూనా పత్రం నందు గణేష్ మండప వివరాలను పొందుపరుస్తూ సంబంధిత ఏ ఈ కార్యము లో అందజేయవలసి ఉంటుందని ఏ డి ఏ ఎం అనురాధ శుక్రవారం ఉత్సవమూర్తులకు సూచించారు.ఇలా కమిటీ వారు మీ వివరాలను అందజేసి ఏఈ కార్యాలయము అనుమతి పొందిన వారికి మాత్రమే ఉచిత విద్యుత్తును వర్తింప చేయడం జరుగుతు ందని ఆమె పేర్కొన్నారు. మండపాలు ఏర్పాటు చేసుకునే వారు తప్పనిసరిగా మేము నిర్దేశించిన ఆదేశాలను పరిగణలోకి తీసుకొని మీ కార్యక్రమాలను నిర్వహించుకోవచ్చు అన్నారు.అలా నిబంధనలు పాటించిన వారికి విద్యుత్తు పునరుద్దించబడదుం



# విద్య వైద్యాన్ని మెరుగుపరచండి

**-మధ్యాహ్నం భోజనం లో పౌష్టికాహారం అందించాలి**

**-కంప్యూటర్ ల్యాబ్,సైన్స్ ల్యాబ్, అగ్రికల్చర్ ల్యాబ్ తో కూడిన విద్యను అందించాలి**

**-ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందించేందుకు చర్యలు తీసుకోవాలి**

**-డి.ఎస్.పి ధర్మ సమాజ్ పార్టీ కలెక్టర్లకు వినతి - ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు వీరపాగ రామకృష్ణ**



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి:** వనపర్తి జిల్లాలో వివిధ మండల, గ్రామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను, ప్రభుత్వ పాఠశాలలను ధర్మ సమాజ్ పార్టీ నాయకులు సందర్శించి, విద్య వైద్యం లో ఉన్న సమస్యలు ప్రాథమికంగా ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు బోధించే అధ్యాపకులు నాణ్యతతో కుడిన కంప్యూటర్ ల్యాబ్,సైన్స్ ల్యాబ్, అగ్రికల్చర్ ల్యాబ్ తో కూడిన విద్యను అందించాలి, మధ్యాహ్న భోజనంలో పిల్లల బరువు తగ్గట్టుగా పౌష్టికాహారం అందించాలని, సురక్షితమైన తాగునీటిని ప్రతి పాఠశాలలో ఏర్పాటు చేయాలని, ప్రతి ప్రభుత్వ పాఠశాలలో టీచింగ్ %డ%నాన్ టీచింగ్ స్టాఫ్ ను నియమించాలని, పాఠశాల ఆరోగ్య కేంద్రాలలో పరిశుభ్రమైన బాత్రూమ్స్. టాయిలెట్స్ కల్పించాలని, శానిటేషన్ చేయడం మరుగుదొడ్లను శుభ్రపరచడం,అన్ని రకాల రోగులకు సంబంధించిన డాక్టర్లను అందుబాటులో ఉంచే ప్రజలకు 24/7 వైద్య సేవలు అందించే విధంగా చూడాలని, అన్ని రకల రోగాలకు సంబంధించిన మందులు నిత్యం అందుబాటులో ఉండే విధంగా రక్తా మరియు మూత్ర, ఎక్స్ రే, సిటీస్కాన్ ఎంఆర్ఐ కాని పరికరాలను కూడా అందుబాటులో ఉంచి మెరుగైన వైద్య సేవలు ప్రభుత్వం కల్పించాలని, ఏ రకమైన టెస్ట్ రిపోర్ట్ అయిన 12 గంటలో రోగులకు అందించాలని, అన్ని శాఖల్లో ఉన్న ఖాళీలను భర్తీ చేసి పేద ప్రజలందరికీ నాణ్యమైన వైద్య సేవలు అందే విధంగా చొరవ చూపాలని, సూచించాలని అధ్యయనం చేసిన వినతి పత్రాన్ని వనపర్తి జిల్లా కలెక్టర్లకు అందజేశారు అలాగే ఆరోగ్య కేంద్రంలో ఉన్న వసతులను మరియు శానిటేషన్, ఫార్మసీ, పేషెంట్స్ బెడ్స్ ల్యాబ్స్ సందర్శించిన విద్య, వైద్యం వసతి రోగులకు కల్పించిన తీరును నాయకులు కలెక్టర్ కు వివరిస్తూ ప్రైవేట్ హాస్పటల్లో యాంటీబయాటిక్ అండ్ స్టెరాయిడ్స్, విచ్చలవిడిగా వినియోగని నియంత్రిస్తూ అధిక మొత్తంలో వసూలు చేస్తున్న. నాణ్యత లేని వైద్యాన్ని అరికట్టాలని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు అశోక్, మన్యం, బలరాం, ఈశ్వర్, కురుమయ్య తదితరులు పాల్గొన్నారు

## ఎస్ ఆర్ అండ్ బిజిఎన్ఆర్ కళాశాల పూర్వ విద్యార్థుల (1956-2023) అపూర్వ సమ్మేళనంకు ఏర్పాట్లు పూర్తి

**-అధ్యక్ష కార్యదర్శులు ఎన్ తిరుమలరావు,వి ఆనంద్ కుమార్**




**అక్షర విజేత ఖమ్మం :-** యస్ఆర్ బిజీయన్ఆర్ కళాశాల పూర్వ విద్యార్థి సంఘం అపూర్వ సమ్మేళనం సెప్టెంబర్ 8న నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి అయినట్లు ఈరోజు కార్యవర్గం సమావేశం అనంతరం ఆ కళాశాల పూర్వ విద్యార్థి సంఘం అద్యక్ష, కార్యదర్శులు నల్లమోతు తిరుమల రావు,వీరవల్లి ఆనంద్ కుమార్ లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అతివృష్టిమూలంగా కొంత సభ్యుల్లో ఆందోళన తలెత్తి నప్పటికీ కార్యక్రమంకు ఉన్న ప్రాదాన్యత రిత్య షెడ్యూల్ ప్రకారమే జరపాలని నిర్ణయం తీసుకున్నట్లు వారు తెలిపారు.ఇప్పటికే ముఖ్య అతిథులు ఆహ్వానం తోపాటు స్వాగతం ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వారు వెళ్ళడించారు.తొలుత కళాశాలభూరి విరాళం దాత గెంటేల నారాయణరావు విగ్రహం కు పూలమాల వేయడంతో పాటు, ఆయన 65వవర్థంతిని ఘనంగా నిర్వహించనున్నట్లు వారు తెలిపారు.అనంతరం 1) అఖండ జ్ఞాన జ్యోతి గెంటేల నారాయణరావు బయోగ్రఫీ,2) 'చదువులమ్మ ఒడిలో జ్ఞాప కాలం' పుస్తకాలు ఆవిష్కరణ కార్యక్రమం, అటు తర్వాత పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం జరుగుతుందని వారు తెలిపారు. ఈకార్యక్రమం ప్రారంభం కుముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రి మల్లు బట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం కార్పొరేషన్ మేయర్ పునుకోలు నీరజ, కళాశాల ప్రిన్సిపాల్ డా. మహమ్మద్ జకీరుల్లా, జిల్లా కలెక్టర్ తదితరుల తోపాటు , విశిష్ట అతిథులుగా చదివిన మాజీ,తాజా యంయల్ఏ, యంపి, యంయల్సీ లను ఆహ్వానిస్తున్నట్లు వారు ం 1956-2023వరకుపూర్వ విద్యార్థులు అపూర్వ సమ్మేళనం లో పాల్గొనాలని,సరికొత్త స్ఫూర్తితో కార్యక్రమాల నిర్వాహణ జరుగుతుందని వారు తెలిపారు.

## అవార్డు గ్రహీతలకు ఘన సన్మానం



**అక్షర విజేత అశ్వారావుపేట :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాఅశ్వారావుపేట నియోజకవర్గం నుంచి పలు ప్రభుత్వ పాఠశాలలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు నిన్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని టీచర్స్ డే సందర్భంగా విద్యా బోధనలో ఉత్తమ ప్రతిభ కనబరిచి అవార్డులు అందుకున్న వారందరికీ ఈరోజు గండుగులపల్లి క్యాంపు కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ దంపతుల చేతుల మీదుగా ఘన సన్మానం చేసి జ్ఞాపికలనుఅందించారు.వారితో పాటుగా నియోజకవర్గంలోని ఐదు మండలాల విద్యాధికారులను కూడా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యారంగానికి వైద్య రంగానికి ప్రథమ ప్రాముఖ్యతనిస్తానని నియోజకవర్గంలోని అన్ని మండలాల ప్రభుత్వ పాఠశాలలను ఈ ఐదు సంవత్సరాల కాలంలో అన్ని సౌకర్యాలు కల్పించి ఉత్తమ విద్యార్థులను తీర్చిదిద్దే బాధ్యత తనదని దీనికి ఉపాధ్యాయుల సహకారం చాలా అవసరం అని నేను తప్పకుండా అనుకున్న లక్ష్యం నెరవేరాలంటే నియోజకవర్గంలో పనిచేసే ఉపాధ్యాయులంతా అంకితభావంతో పనిచేసే మంచి ఫలితాలు సాధించి నియోజకవర్గానికి ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు,ం

## సైక్లింగ్ విద్యార్థులకు అభినందన



**అక్షర విజేత కృష్ణ:** తెలంగాణ రాష్ట్ర సైక్లింగ్ అసోసియేషన్ అధ్యక్షులు కార్యదర్శులు పి .మల్లారెడ్డి, బి. విజయ కాంతారావు ఆదేశాల మేరకు, నారాయణపేట జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి విశ్రాంత పీఈటి బి.గోపాలము ఆధ్వర్యంలో ఈనెల 6న ,కృష్ణ మండలము మేరీ మెమోరియల్ గుడెబల్లూర్ పాఠశాల బాలికలకు ఈ నెల 6న సబ్ జూనియర్స్ రెండు కిలోమీటర్ల రోడ్డు స్పీడ్ సైకిలింగ్ పోటీలను జిల్లా ప్రధాన కార్యదర్శి బి. గోపాలం నిర్వహించి ,క్రీడా ప్రతిభను చాటిన జి .త్రివేణి, ఎస్ .సింధు ,ఎం .పల్లవి, ఆల్ పియ బేగంలను ఎంపిక చేసి, వారికి మెడల్స్ ను ,శాలువాతో సన్మానం చేసి అభినందించినట్లు తెలిపారు పాఠశాల ప్రిన్సిపల్ వెంకటేష్, చైర్మన్ జగ్గారెడ్డి సంతోషాన్ని వ్యక్తపరుస్తూ ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీలకు ఎంపికైన బాలికలు ఈనెల 14, 15 తేదీలలో నిజామాబాద్ లో జరుగు, రాష్ట్రస్థాయి సైకిలింగ్ పోటీలలో పాల్గొంటారని ప్రిన్సిపాల్ వెంకటేష్ తెలిపారు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన బాలికలను జిల్లా ప్రధాన కార్యదర్శి బి.గోపాలం ,పాఠశాల యాజమాన్యం వెంకటేష్, జగ్గారెడ్డి, పి ఈటి రాజు, ఉపాధ్యాయ బృందముమరియు విద్యార్థులను అభినందించారు.

## మేడికొండ పులికల్ అయిజ గ్రామాల మధ్య నిలిచిన రాకపోకలు



**అక్షర విజేత అయిజ:**అలంపూర్ నియోజకవర్గం జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలం పోలోను వాగు వద్ద నిర్మించిన తాత్కాలిక రోడ్డు మార్గం గత కొద్దిరోజులుగా కురుస్తున్న వర్షాలకు కొట్టుకుపోవడం వలన ఇరు గ్రామాల మధ్య రాకపోకలకు ఇబ్బందిగా మారడంతో సమస్యను తెలుసుకున్న అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డా.ఏస్ఎ సంపత్ కుమార్ వంతెన నిర్మాణ పనులను పరిశీలించి ఉన్నతాధికారులతో మాట్లాడి వెంటనే తాత్కాలిక రోడ్డుకు మరమ్మత్తులు చేయాలని ఆదేశించారు అంతేకాకుండా నిర్మిస్తున్నటువంటి నూతన బ్రిడ్జి నిర్మాణాన్ని కూడా త్వరితగతిన పూర్తి చేసి చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు ఎలాంటి అవంతరాలు లేకుండా చూడాలని ఆయన అధికారులకు సూచించారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఉప్పరి దొడ్డప్ప ,వైస్ చైర్మన్ కొమ్ము కుమార్,మేడికొండ లక్ష్మీకాంతరావు,మహిళా నాయకురాలు సులోచనమ్మ, కిసాన్ సెల్ అధ్యక్షులు కొంకల నాగరాజు,మరియు ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు...

## రత్నగిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జూపల్లి అరుణ్ జన్మదిన వేడుకలు





**అక్షర విజేత/ కొల్లాపూర్ :** కొల్లాపూర్ పట్టణంలోని రత్నగిరి ఫౌండేషన్ కార్యాలయంలో కన్వీనర్ కేతూరి ధర్మతేజ ఆధ్వర్యంలో ఘనంగా జూపల్లి అరుణ్ జన్మదిన వేడుకలు నిర్వహించారు కొల్లాపూర్ కార్యాలయం ముందు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కేకును జూపల్లి కుటుంబ సభ్యురాలు జూపల్లి పుష్పమ్మ మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ మేకల రమ్య మహేముదబేగం కౌన్సిలర్లు పిన్నంశెట్టి జ్యోతి మేకల శీరిష లు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జన్మదిన వేడుకల సందర్భంగా మొక్కలు నాటారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో వారసత్వ రాజకీయాలకు భిన్నంగా తనకంటూ పేరు ప్రఖ్యాతలు పొందుతూ రత్నగిరి ఫౌండేషన్ ద్వారా నిరుపేద.నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలను కల్పిస్తూ వారికి అండగా వుంటూ యువత చేడు వ్యాసనాల బారిన పడకుండా చైతన్యవంతమైన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని వారు కొనియాడారు ఈ కార్యక్రమంలో ప్రస్తుత మరియు మాజీ ప్రజాప్రతినిధులు యన్మన్ బెట్ల నాగరాజు.పసుపుల నర్సింహ.పిన్నంశెట్టి శేఖర్.నయీమ్.మేకల రాముడు.కమలాకర్ రావు.అన్వర్.ఖాదర్ పాషా.వంగ రాజశేఖర్ గౌడ్.బోరేల్లి మహేష్.శివ.ఎల్లగౌడ్.సీఆర్పీఎఫ్ర మేష్.కబీర్. జగతి. చంద్రశేఖర్ శెట్టి.కిరణ్.అఖిల్.వెంకట్ రాజు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు రత్నగిరి ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మండల ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు

### బిజెపి నాయకులు రాయల రమేష్



**అక్షర విజేత తల్లాడ:** ఖమ్మం జిల్లా తల్లాడ మండల ప్రజలకు బిజెపి నాయకులు రాయల రమేష్ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈరోజు నుంచి వినాయకుని ప్రతిష్టించి జరిగే పూజా కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొని వినాయకుడు ఆశీస్సులు పొందాలని, బొజ్జ గణనాథుడిని ఘనంగా పూజించి గంగ తల్లి ఒడిలోకి చేర్చాలని తెలిపారు, వినాయకుని పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని ఎటువంటి ఆటంకాలు లేకుండా ప్రశాంతమైన వాతావరణంలో పూజలు నిర్వహించి ఆ గణనాథుని ఆశీస్సులు పొందాలని గణేష్ మండపాల వద్ద తగు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు.

# అలంపూర్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి

### - ఏఐసీసీ కార్యదర్శి సంపత్‌కుమార్ - మార్కెట్ కమిటీ చైర్మన్ దొడ్డప్పకు సన్మానం



**ఎర్రవల్లి/ అయిజ/ రాజోలి, సెప్టెంబర్ 6 :** నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని, రాష్ట్రంలోని ఏ నియోజకవర్గానికీ రానన్ని పదవులను అలంపూర్‌కు తీసుకొస్తానని ఏఐసీసీ కార్యదర్శి సంపత్‌కుమార్ అన్నారు. ఎర్రవల్లి, అయిజ, రాజోలి మండలాల్లో శుక్రవారం ఆయన పర్యటించారు. ఎర్రవల్లిలోని ఎస్ఎస్ అడిటోరియంలో ఏర్పాటు చేసిన సమావేశం లో అలంపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దొడ్డప్పతో పాటు, డైరెక్టర్లను ఘనంగా సన్మానించారు. అనంతరం అయన మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడి పని చేస్తున్న వారికి ప్రాధాన్యం ఉంటుంద న్నారు. భారీ వర్షాలకు నియోజకవర్గంలో రోడ్లు, కాలువలు కోతలకు గురయ్యాయన్నారు. ఈ పరిస్థితులపై కలెక్టర్‌తో సమీక్షించానని చెప్పారు. ప్రాజెక్టులకు సంబంధించి ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్‌తో మాట్లాడినట్లు తెలి పారు. మల్లమ్మకుంట రిజర్వాయర్ పనులను త్వ రలో పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఇందిరమ్మ కమిటీల్లో కార్యకర్తలే కీలకంగా ఉంటారన్నారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అలంపూర్ నియోజకవర్గ అధ్యక్షుడు జోగుల రవి, పార్టీ మండల అధ్యక్షుడు వెంకటేష్‌యాదవ్, కార్యదర్శి సిరాజ్, నాయకులు నీలిశ్రీనివాస్, సోమనాద్రి, సీతారామిరెడ్డి, రాజ్‌కుమార్, మార్కెట్ వైస్ చైర్మన్ కుమార్, డైరెక్టర్లు రుక్మానందరెడ్డి, చెన్నకృష్ణారెడ్డి, మస్తాన్, సులో చన పాల్గొన్నారు.

**కాంట్రాక్టర్లను వెనుకేసుకురావొద్దు**

కాంట్రాక్టర్లను వెనుకేసుకు రావడం కాదు, పనులు చేయాలని ఏఐసీసీ కార్యదర్శి సంపత్‌కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అయిజ పట్టణ సమీపంలోని పొలోని వాగుపై వంతెన నిర్మాణ పనులను శు క్రవారం పార్టీ ముఖ్య నాయకులతో కలిసి పరిశీలించారు. అనంతరం డీఈ కిరణ్‌కుమార్‌కు ఫోన్ చేసి వివరాలు తెలుసుకున్నారు. వంతెన నిర్మా ణం ఆలస్యం అవుతోందని, తాత్కాలికంగా ఏర్పాటు చేసిన మట్టి వంతెన కూలిపోయిందని, అయినా ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. డీఈ సర్దిచెప్పే ప్రయత్నం చేయడంతో అసహనం వ్యక్తం చేశారు. రోడ్డు తెగిపోవడంతో మంత్రాలయం, ఎమ్మి గనూర్, ఆదోని, బెంగళూరుకు వెళ్ళే ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారని, త్వరగా పనులు పూర్తి చేయాలన్నారు. ఆయన వెంట అలంపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొడ్డప్ప, నాయకులు లక్ష్మీకాంతరావు, చంద్రన్నగౌడు, దేవేంద్ర, మైనర్‌బాబు, జైనుద్దీన్, రంగన్న, కౌన్సిలర్ దేవరాజు ఉన్నారు.

**శాశ్వత పరిష్కారం చూపాలి**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల సరిహద్దులోని సుంకేసుల డ్యాం కరకట్ట సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ఏఐసీసీ కార్యదర్శి ఎస్ఏ సంపత్ కుమార్ అన్నారు. కరకట్ట కోతకు గురవు తున్న విషయాన్ని కాంగ్రెస్ పార్టీ రాజోలి మండల అధ్యక్షుడు దస్తగిరి ఆయన దృష్టికి తీసుకెళ్లారు. అందుకు స్పందించిన ఆయన శు క్రవారం సుంకే సుల డ్యాంను, కరకట్టను పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఆర్డీఎస్ ఆయకట్టుదారుల సంఘం మాజీ చైర్మన్ తనగల సీతారామిరెడ్డి మాట్లాడుతూ 2009లో వచ్చిన భారీ వరదలకు కరకట్ట కొట్టుకు పోయిందని తెలిపారు. దీంతో అప్పటి ప్రభుత్వం కరకట్టను నాసిరకంగా నిర్మించడంతో, ఇటీవల కురిసిన వర్షాలకు కోతకు గురైందని చెప్పారు. అనంతరం సంపత్‌కుమార్ ఇరిగేషన్ అధికారులతో ఫోన్లో మాట్లాడారు. కరకట్ట ఎత్తు పెంచి, నాణ్యతగా నిర్మించాలన్నారు. అందుకు దాదాపు రూ. 200 కోట్లు అవసరమని తెలిపారు. ఈ విషయంపై ఉన్నతాధికారులతో సమావేశమై ప్రతి పాదనలు పెట్టాలన్నారు. ప్రభుత్వం నుంచి ఏదైనా సహకారం కావాలంటే, సీఎం రేవంత్ రెడ్డితో మాట్లాడుతామన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అ?ధ్యక్షుడు దస్తగిరి, నాయకులు హసన్, కుర్వ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## పిసిసి అధ్యక్షుడిగా ఎన్నో మధురస్మృతులు ఉన్నాయి

**తనపై సోనియా ఉంచిన నమ్మకాన్ని నిజం చేసిన**

**కొత్త పసిసి చీఫ్‌కు పూర్తి అండగా ఉంటానన్న రేవంత్**

**హైదరాబాద్,సెప్టెంబర్6:** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ బాధ్యతలను మహేష్ కుమార్ గౌడ్‌కి అప్పగించడం ఆనందంగా ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సోనియా గాంధీ పూర్తి విశ్వాసంతో తనను పీసీసీ చీఫ్ చేశారని గుర్తు చేసుకున్నారు. తన పదవీకాలంలో అత్యంత విలువైన జ్ఞాపకాలున్నాయని, రాహుల్ గాంధీ చేసిన భారత్ జోడోయాత్ర మరవలేనిదని వ్యాఖ్యానించారు. టీపీసీసీ చీఫ్‌గా ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్‌ను కాంగ్రెస్ హైకమాండ్ నియమించిన విషయం తెలిసిందే. దీంతో పీసీసీ బాధ్యతలకు దూరమైన సీఎం రేవంత్ రెడ్డి భావోద్వేగంగా స్పందించారు. తన కాలంలో చేసిన పనులను ఆయన గుర్తు చేసుకున్నారు. తన పదవీకాలాన్ని గుర్తు చేసుకుంటే గర్వంగా ఉందంటూ ఎమోషనల్ అయ్యారు. తనకు సహకరించిన పార్టీ నేతలకు, పార్టీ సైనికులకు కృతజ్ఞతలు అని పేర్కొన్నారు.ఇక క్లిష్ట పరిస్థితుల్లో భారీగా పార్టీ డిజిటల్ మెంబర్‌షిప్ డ్రైవ్ చేశామని అన్నారు.